క్లుప్తంగా

జాతీయ విద్యాసదస్సుకు కామారెడ్డి వాసి

కామారెడ్డి రూరల్ : హైదరాబాద్‌లోని సాంస్కృతిక వనరుల, శిక్షణ కేంద్రంలో జరిగిన జాతీయ నూతన విద్యా విధానం-2020 సదస్సుకు రాష్ట్రవ్యాప్తంగా 60 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సదస్సుకు కామారెడ్డి జిల్లా చిన్న మల్లారెడ్డి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు విజయగిరి రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ విద్యా విధానంలో ముఖ్యాంశాలపై ఓరియంటేషన్ తరగతులు నిర్వహించారన్నారు.

ప్రమాదకరంగా అంగన్‌వాడీ భవనం



లింగంపేట: మండలంలోని సజ్జన్‌పల్లి గ్రామానికి చెందిన అంగన్‌వాడి భవనం పైకప్పు నుంచి పెచ్చులూడి ప్రమాదకరంగా మారిందని సర్పంచ్ పుట్టి పోచయ్య తెలిపారు. భవనం శిథిలావస్థకు చేరడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గురువారం పైకప్పు నుంచి పెచ్చులూడి పడ్డాయని ఆ సమయంలో కేంద్రంలో చిన్నారులు లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

బెడ్‌షీట్ల పంపిణీ



ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి పట్టణంలోని బీసీ హాస్టల్ విద్యార్థులకు ఎంపీపీ మాధవి శుక్రవారం బెడ్‌షీట్లు, ట్రంకు బాక్సులు, నోట్ బుక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డెన్లు నరేష్, కృష్ణ, పాపయ్య పాల్గొన్నారు.

ఉచిత కంటి పరీక్షలు



పిట్లం: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ హరికిషన్‌రావు 61 మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ కోసం 11 మందిని బోధన్ ఆస్పత్రికి రెఫర్ చేశారు. పిట్లం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కిషన్, కాశీరెడ్డి, యూసుఫ్, సంతోష్, శేఖర్ పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

తాడ్వాయి: మండలంలోని చందాపూర్‌లో మెటల్ రోడ్డు పనులను ఎంపీటీసీ జంగం సునీత, ఉప సర్పంచ్ లక్ష్మారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. రోడ్డు పనులు పూర్తయితే పొలాలకు వెళ్లే రైతులకు ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మారెడ్డి, నాయకులు మంగారెడ్డి, లక్ష్మన్, నాగరాజుగౌడ్, రాజిరెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, నర్సారెడ్డి పాల్గొన్నారు.

ఐటీఐలో అధిక ఫీజు వసూలుపై ఫిర్యాదు



బాన్సువాడ : మండలంలోని ఓ ప్రైవేట్ ఐటీఐ యాజమాన్యం విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ బీసీ విద్యార్థి సంఘం నాయకులు ఆర్డీవో కార్యాలయం ఏవో సునందకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం ఏడాదికి రూ. 470 ఫీజు నిర్ణయించగా ఒక్కో విద్యార్థి నుంచి రూ. 3 వేల వరకు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం డివిజన్ అధ్యక్షుడు విజయ్‌కుమార్, నాయకులు ప్రవీణ్‌గౌడ్, నిఖిల్ గౌడ్, రాఘవేంద్ర, విష్ణు, కేశవ పాల్గొన్నారు.

హోంమంత్రికి ఆహ్వానం



నాగిరెడ్డిపేట: మండలకేంద్రం గోపాల్‌పేటలో నూతనంగా నిర్మించిన మసీదు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని రాష్ట్ర హోం మంత్రి మహ మూద్ అలీని ఇన్‌చార్జి ఎంపీపీ రాజ్‌దాస్, మండల కో ఆప్షన్ సభ్యుడు షాహెద్‌పాష ఆహ్వానించారు. శుక్రవారం హైదరాబాద్‌లో వారు హోంమంత్రిని కలిశారు. గోపాల్‌పేట ఉపసర్పంచ్ దుర్గేష్, నాయకులు బాషు మియా, క్రిష్ణ తదితరులు హోం మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

కార్మికుల పోరుబాట

- కనీస వేతనం, ఉద్యోగ భద్రతకు డిమాండ్
- డిమాండ్లు సాధించే వరకు సమ్మె కొనసాగిస్తామని వెల్లడి



సమస్యలు పరిష్కరించాలని దోమకొండలో ప్రభుత్వ విప్‌నకు వినతిపత్రం ఇస్తున్న కార్మికులు



బీబీపేటలో సమ్మెలో పాల్గొన్న పంచాయతీ కార్మికులు

బీబీపేట/సాక్షి నెట్‌వర్క్: కనీస వేతనాలు అమలు చేయడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలనే తదితర డిమాండ్లతో జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులు ఈ నెల 6వ తేదీ నుండి సమ్మెబాట పట్టారు. కార్మికులకు పలు రాజకీయ పార్టీల నాయకులు మద్దతు తెలిపారు.



రాజంపేటలో..

సమస్యలు పరిష్కరించాలని దోమకొండలో విప్ గంప గోవర్ధన్‌కు కార్మికులు వినతిపత్రం అందజేశారు. జిల్లాలో ఉన్న 536 గ్రామాల్లో దాదాపు రెండు వేల మంది పంచాయతీ కార్మికులు పనిచేస్తున్నారు. మూడేళ్ల కిందట జీవో 51 తీసుకొచ్చిన రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికులతో అన్ని రకాల పనులు చేయిస్తోంది. మల్టీపర్పస్ కార్మికుల్లో సఫాయి, ఎలక్ట్రీషియన్, వాటర్‌మెన్, ట్రాక్టర్ డ్రైవర్ ఉన్నారు. ఈ ఏడాది మే డే సందర్భంగా పెంచిన రూ. వెయ్యితో కలిసి ఒక్కో కార్మికుడికి ప్రస్తుతం రూ. 9,500 చొప్పున వేతనం చెల్లిస్తున్నారు. పీఆర్సీలో నిర్ణయించిన ప్రకారం రూ. 19 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. కారోబార్లు, బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శులుగా నియమించాలని, వయస్సు కారణంగా కార్మికులను తొలగిస్తే వారి కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కార్మికులు కోరుతున్నారు.



మద్నూర్‌లో..



భిక్కనూరులో..

సీఎం హామీని నిలబెట్టుకోవాలి



2018లో 46 రోజులు చేస్తే గౌరవ వేతనం రూ. 19 వేలు ఇస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. సీఎం హామీని నిలబెట్టుకోవాలి. లేదంటే ఉద్యమం కొనసాగిస్తాం.

– సిద్దరాంలు, కార్మికుల సంఘం నాయకుడు

చిన్నచూపు తగదు



వెట్టి చాకిరి చేస్తున్నా ప్రభుత్వం చిన్నచూపు చూడటం తగదు. కార్మికులు సంతోషంగా పని చేస్తేనే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయి.

– రాజయ్య, కార్మికుల సంఘం నాయకుడు

నాణ్యమైన భోజనాన్ని అందించాలి



ఉప్పల్‌వాయిలోని గురుకుల వసతి గృహంలో భోజనాన్ని పరిశీలిస్తున్న మోహన్‌రెడ్డి



కోనాపూర్‌లో టీచర్లతో మాట్లాడుతున్న సర్పంచ్

రామారెడ్డి: విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జెడ్పీ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి సూచించారు. మండలంలోని ఉప్పల్ వాయి ఎస్సీ హాస్టల్, గురుకుల వసతి గృహాలను శుక్రవారం ఆయన తనిఖీ చేసి భోజనాన్ని పరిశీలించారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మహేందర్ రెడ్డి, ఇర్ఫాన్, కనుగందుల నవీన్ తదితరులు ఉన్నారు.

బాన్సువాడ రూరల్: మండలంలోని కోనాపూర్ జెడ్పీ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో కలిసి సర్పంచ్ వెంకట రమణారావు భుజించారు. పాఠశాల హెచ్‌ఎం చారి, ఉపాధ్యాయులు నర్సింగ్‌రావు, అంజయ్య, రాజు, దుర్గాప్రసాద్, ఎస్‌ఎంసీ చైర్మన్ ఈశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



కామారెడ్డి అర్బన్/కామారెడ్డి టౌన్/ఎల్లారెడ్డి: ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ కోసం 29 ఏళ్లుగా పోరాటం చేస్తున్నా ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షుడు ఆర్.బాగయ్య అన్నారు. ఎమ్మార్పీస్ నాయకులు లక్ష్మి, లత, స్వాతి, రేణుక, పెంటయ్య, సంజీవ్, కళ్యాణ్, కార్తీక్, బాబురావ్, శంకర్, అంజయ్య, రాజలింగం, పద్మారావు, పర్వయ్య పాల్గొన్నారు.

ఇంటింటికీ మొక్కల పంపిణీ



కిష్టాపూర్‌లో మొక్కలను పంపిణీ చేస్తున్న ఎంపీడీవో వేంకటేశ్వర్లు



తుజాల్‌పూర్‌లో..

సాక్షి, నెట్‌వర్క్: హరితహారం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పలు గ్రామాల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు మొక్కలను పంపిణీ చేశారు. మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. పిట్లం మండలం కిష్టాపూర్‌లో ఎంపీడీవో వేంకటేశ్వర్లు, సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామంలో సర్పంచ్ సంబు లలితాబాయి ఇంటింట మొక్కలు పంపిణీ చేశారు. హరితహారం కార్యక్రమంలో మహిళలు భాగస్వాములు కావాలని ఏపీఎం బాలపోచయ్య బీబీపేటలో నిర్వహించిన మహిళా సమాఖ్య సమావేశంలో సూచించారు. తాడ్వాయి మండలం చిట్యాలలో హరితహారం పనులను ఎంపీడీవో రాజ్‌వీర్ పరిశీలించారు.

బిల్లులు మంజూరు చేయాలి



బాన్సువాడ : పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించడంతో పాటు పెంచిన వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బాన్సువాడ ఆర్డీవో కార్యాలయం ముందు నిర్వాహకులు ధర్నా చేపట్టారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు దుబాస్ రాములు మాట్లాడుతూ వంట కార్మికుల బిల్లులు ప్రతి నెల 5లోగా మంజూరు చేయాలన్నారు. మధ్యాహ్న ఏజెన్సీ నిర్వాహకులు ముస్తాఫా, బాల్‌రాజ్, శ్రీనివాస్, లలిత, సరిత పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

భిక్కనూరు: మండలంలోని జంగంపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి బాల రాజవ్వ అనారోగ్యానికి గురికావడంతో చికిత్స నిమిత్తం సీఎంఆర్‌ఎఫ్ పథకం నుంచి ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ శుక్రవారం రూ. 2 లక్షల విలువ చేసే ఎల్‌వోసీని అందజేశారు.

లింగంపేట: మండలంలోని ఒంటర్‌పల్లిలో పలువురి లబ్ధిదారులకు ఏఎంసీ వైస్ చైర్మన్ సిద్దారెడ్డి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజయ్య, నాయకులు రాజిరెడ్డి, అశోక్, కిషన్‌నాయక్, సాయిలు, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

బిచ్కుంద: మండలంలోని రాజుల్లాలో శుక్రవారం ఎంపీపీ అశోక్ పలువురి లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.



ఎల్‌వోసీని అందజేస్తున్న ప్రభుత్వ విప్

పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

కామారెడ్డి టౌన్: ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శుక్రవారం డీఈవో ఎస్.రాజుకు వినతిపత్రం అందజేశారు. విద్యార్థులకు పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేయలేదని పేర్కొన్నారు. జిల్లాలో ఖాళీలుగా ఉన్న ఎంఈవో, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. కార్య క్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు మోజిరాం, ప్రవీణ్ పాల్గొన్నారు.



డీఈవోని కలిసిన పీడీఎస్‌యూ నాయకులు

ఆధ్యాత్మికం

- ఘనంగా సంతోషిమాత ఆలయ వార్షికోత్సవం



భిక్కనూరు: మండల కేంద్రంలోని శ్రీ నగరేశ్వరాలయంలో ఉన్న సంతోషిమాత ఆలయం వార్షికోత్సవం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గణపతి పూజ, హోమం నిర్వహించారు. మహిళలు అమ్మవారికి వొడి బియ్యం, కట్న కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు పబ్బ నాగరాజు, ప్రధాన కార్యదర్శి గంగెల్లి మధుసూధన్, కోశాధికారి కోడిప్యాక అంజనేయులు, ప్రతినిధులు బోందుగుల రవీందర్, బోందుగుల సత్యనారాయణ, నాగరాజయ్య, గంగెల్లి జగదీశ్వర్, పబ్బ సాయినాథ్, చీకోటి బాలాజీ, గంజి శ్రీనివాస్,గజవాడ రాజేందర్, శ్రీనివాస్, ధన్నారపు శ్రీరాం, శెనిశెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

- మైసమ్మ పండుగ..



నస్రుల్లాబాద్: మండలంలోని మైలారం గ్రామంలో మైసమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించారు.

- శబరిమాత ఆశ్రమంలో ప్రత్యేక పూజలు



తాడ్వాయి: మండల కేంద్రంలోని శబరి మాత ఆశ్రమంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శబరి మాత ప్రతిమ, దివ్యసమాధిని వివిధ రకరకాల పూలతో అలంకరించారు.

- సరస్వతి ఆలయంలో అక్షరాభ్యాసం

కామారెడ్డి రూరల్: ఇల్చిపూర్ గ్రామంలో ఉన్న సరస్వతి ఆలయంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా అమ్మవారికి అర్చనలు, అభిషేకం చేశారు. ఆలయ నిర్మాణ దాత పార్శి విఠల్‌పటేల్, కోలల సిద్దాగౌడ్, రొండ్ల నారాయణరెడ్డి, మహేష్, రాములు పాల్గొన్నారు.

- వర్షం కోసం దర్గాలో ప్రార్థనలు



నిజాంసాగర్: వర్షం కోసం మండలంలోని మహమ్మద్‌నగర్ దర్గాలో స్థానికులు ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో గున్కుల్ సొసైటీ చైర్మన్ వాజిద్ అలీ, నాయకులు దఫేదార్ విజయ్‌కుమార్, కాశయ్య, మహేందర్, మిడుత సాయిలు, అంబయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బకాయిలు సకాలంలో చెల్లించాలి



బీబీపేటలో సమావేశమైన మహిళా సంఘ సభ్యులు

లింగంపేట: మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని ఏపీడీ మురళీ కృష్ణ సూచించారు. శుక్రవారం స్థానిక ఐకేపీ కార్యాలయంలో లింగంపేట, నాగిరెడ్డిపేట, ఎల్లారెడ్డి, గాంధారి, తాడ్వాయి, నిజాంసాగర్ మండలాలకు చెందిన సంఘ సభ్యులు, సిబ్బందితో సమావేశమయ్యారు. తీసుకున్న రుణాలు రికవరీ అయిన తర్వాతనే కొత్త రుణాలు ఇస్తామన్నారు. డీపీఎం రవిందర్‌రావు, సుధాకర్, సురేష్, ఏపీ ఎంలు శ్రీనివాస్, రాంనారయణగౌడ్, ప్రసన్నరాణి, గంగరాజు, జగదీష్, రవీందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీబీపేట: మహళ సంఘ సభ్యులు తీసుకున్న రుణాలు చెల్లిస్తే కొత్త రుణాలు ఇస్తామని ఏపీఎం బాలపోచయ్య పేర్కొన్నారు. స్థానిక సమాఖ్య కార్యాలయంలో సంఘ సభ్యులతో సమీక్షించారు. కార్యక్రమంలో సీసీలు బాల్‌చంద్రం, రాజేశ్వర్‌రెడ్డి, నవీన్, శ్రీను, రాజెందర్‌గౌడ్ పాల్గొన్నారు.

చెత్త తొలగింపు



తాడ్వాయిలోని ఓపెన్ బావివద్ద శుభ్రం చేయించిన అధికారులు (నేడు)



బావివద్ద చెత్తా చెదారంతో పేరుకు పోయిన దృశ్యం (నాడు)

తాడ్వాయి: మండల కేంద్రమైన తాడ్వాయిలోని ఒపెన్ బావివద్ద పేరుకు పోయిన చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈనెల 3న 'చెత్తను తొలగించరూ' శీర్షికను సాక్షిలో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. బావిచుట్టు ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించి బ్లీచింగ్ పౌడరును చల్లారు. దీంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

సాక్షి ఎఫెక్ట్..

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



మదన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో చేరికలు



బీర్కూర్‌లో కాసుల బాల్‌రాజ్ ఆధ్వర్యంలో..

భిక్కనూరు: మండల కేంద్రమైన భిక్కనూరుకు చెందిన బత్తుల ముదిరాజ్ సంఘం సభ్యులు శుక్రవారం మాజీ మంత్రి షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మాయమాటలతో తొమ్మిదిన్నర ఏళ్లుగా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యాక్షుడు మద్ది చంద్రకాంత్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీంరెడ్డి, నాయకులు దయాకర్‌రెడ్డి, సిద్దగౌడ్,కోటని స్వామి, అంజనేయులు, గణేశ్, తిరుపతిగౌడ్ పాల్గొన్నారు.

లింగంపేట: మండలంలోని కొండాపూర్, మోతె గ్రామానికి చెందిన పలువురు పీసీసీ ఉపాధ్యక్షుడు మదన్‌మోహన్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మధన్‌మోహన్‌రావు గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు బుర్ర నారాగౌడ్, రఫిక్ పాల్గొన్నారు.

నస్రుల్లాబాద్(బీర్కూర్): బీర్కూర్ మండలంలోని కిష్టాపూర్‌కు చెందిన టీఆర్ఎస్ కార్యకర్తలు బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి కాసుల బాల్‌రాజ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

అధికారంలోకి వస్తే రజకులను ఎస్సీ జాబితాలో చేర్చుతాం



కార్మికులతో మాట్లాడుతున్న షబ్బీర్ అలీ

దోమకొండ: కాంగ్రెస్ హయాంలోనే పేదలకు ఇళ్ల నిర్మాణంలో న్యాయం జరిగిందని మాజీ మంత్రి షబ్బీర్‌అలీ అన్నారు. శుక్రవారం దోమకొండలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం రజక సంఘం భవనం వద్ద సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రజకులకు ఎస్సీ జాబితాలో చేరుస్తామన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్మికులకు ఆయన సంఘీభావం ప్రకటించారు. సమావేశంలో పీసీసీ కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, నాయకులు సీతారం మధు, రామస్వామిగౌడ్, గోపాల్‌రెడ్డి, బాలరాజ్, రమేష్, ప్రసాద్, రాములు, శ్రీహరి, ముత్యంపేట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టాల పంపిణీ

రామారెడ్డి: మండలంలోని కన్నాపూర్ తండా, గోకుల్ తండాలలో శుక్రవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ పోడు భూముల పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం కన్నాపూర్ తండాలో రూ. 30 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయినేజీ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ దశరత్ రెడ్డి, వైస్ ఎంపీపీ రవీందర్‌రావు, కన్నాపూర్‌తండా సర్పంచ్ చందర్‌నాయక్, ఉపసర్పంచ్ సర్మన్‌నాయక్, రంగురవీందర్‌గౌడ్, పడిగెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

అభివృద్ధి పనులు ప్రారంభం

కామారెడ్డి టౌన్: పట్టణంలోని 40వ వార్డులో శుక్రవారం రూ. 85 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులను ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ ముజీబొద్దిన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పున్న రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

గురుపూజోత్సవం

మద్నూర్: మండల కేంద్రంలో శుక్రవారం ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో గురు పూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఆర్‌ఎస్‌ఎస్ సహ కార్యవహ వెంకట్రావ్ హాజరయ్యారు. కార్యక్రమంలో జుక్కల్ ఖండ కార్యవహ సంజయ్, హన్మండ్లు పాల్గొన్నారు.

74వ రోజుకు చేరిన నిరసన దీక్షలు

భిక్కనూరు: మండలంలోని కాచాపూర్ గ్రామంలో ఎంఎస్ఎన్ ఫ్యాక్టరీ నుంచి విడుదలయ్యే వ్యర్థాల నుంచి రక్షించాలంటూ గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలు గురువారం నాటికి 74వ రోజుకు చేరుకున్నాయి.

ప్రధాని సభను విజయవంతం చేయాలి

కామారెడ్డి టౌన్: వరంగల్‌లో శనివారం నిర్వహిస్తున్న ప్రధాన మంత్రి మోదీ బహిరంగ సభకు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నీలం చిన్న రాజులు కోరారు.

బస్తీ ధవాఖానా నిర్మించాలి

భిక్కనూరు: భిక్కనూరులోని పంచాయతీ కార్యాలయం ఎదుట ఉన్న ఖాళీ స్థలంలో బస్తీ ధవాఖానా నిర్మించాలని బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి, అంబేడ్కర్ సంఘం నాయకుడు నర్మల రాంచంద్రం డిమాండ్ చేశారు.

పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించాలి

పిట్లం: రాంపూర్ అంగన్‌వాడీ సెంటర్‌ను మండల పంచాయతీ అధికారి బ్రహ్మం తనిఖీ చేశారు. బాలింతలు, గర్భిణులకు పౌష్టిక ఆహారం ఆవశ్యకతపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, అంగన్‌వాడి కార్యకర్త ఇంద్ర పాల్గొన్నారు.

నేడు, రేపు శ్రీసత్యసాయి టెలీమెడిసిన్ సేవలు

కామారెడ్డి అర్బన్: శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం, ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అనారోగ్య సమస్యలు ఉన్నవారు ఉచిత టెలీమెడిసిన్ సేవలను పొందవచ్చని సేవా సమితి కామారెడ్డి ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. 080-47179797 నంబర్ ఫోన్‌లో సంప్రదించాలని సూచించారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

బిచ్కుంద/నాగిరెడ్డిపేట /లింగంపేట: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని బిచ్కుంద ఎంపీడీవో ఆనంద్, లింగంపేట ఎంపీవో ప్రభాకరచారి, నాగిరెడ్డిపేట ఎంపీడీవో రఘు జప్తిజాన్కంపల్లిలో, సర్పంచ్ శ్రీధర్ గౌడ్ నాగిరెడ్డిలో సూచించారు. నీరు నిలువ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

బస్సు పాసులు ఇవ్వాలి

బాన్సువాడ: దివ్యాంగులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని దివ్యాంగ హక్కుల సాధన కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడు కుమ్మరి సాయిలు ఆధ్వర్యంలో బాన్సువాడ డిపో మేనేజర్ సదాశివ్‌కు వినతి పత్రం అందజేశారు. బస్సుల్లో దివ్యాంగులకు ప్రత్యేక సీటు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సాయిలు, గంగాధర్‌చారి, తాడ్కోల్ గంగాధర్, గోవర్ధన్ పాల్గొన్నారు.